అలమటిస్తున్న వన్య ప్రాణులు..

- అడవుల్లో ఇంకిపోతున్న జలవనరులు
- జంతువుల దాహార్తిని తీర్చడానికి ప్రత్యేక చర్యలు
- సాసర్ పీట్లలో నీళ్లు నింపుతున్న వైనం
- అనంతగిరి అడవుల్లోనూ అధికారులు అలర్ట్

పెద్దేముల్, మార్చి 24 : గ్రీష్మ తాపంతో ఎండలు అధికమవుతున్నాయి. సరియైన సమయానికి సరిపడా వర్షాలు కురవకపోవడంతో అడవుల్లో చెట్లు త్వరగా మోడువారుతున్నాయి. వ్యవసాయ క్షేత్రాలతోపాటు అటవీ ప్రాంతాల్లోనూ జలవనరులు అడుగంటుతున్నాయి. అడవుల్లో ప్రధానంగా కనిపించే సెలయేళ్లు, జలపాతాలు, నీటి కుంటలు ఇంకిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులతో అటవీ జంతువులు, తదితర జీవాలకు తిండి నీరు సరిగా లభించక ఈ వన్యప్రాణులు ఆకలి దప్పులతో అలమటిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎండకాలం దృష్ట్యా వన్య ప్రాణుల సంరక్షణపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిండుగా పచ్చదనంతో అలరారాల్సిన అడవులు మండుతున్న ఎండలకు వాడిపోతున్నాయి. ఆకలి దప్పులతో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నాయి. అడవుల్లో పలు రకాలైన జంతువులు, పక్షులు జీవిస్తుండగా, వాటికి సరిపడా ఆహారం, నీరు దొరక్క జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. అయితే ప్రతియేటా వర్షాలు సమృద్ధిగా కురిసినట్లయితే అడవుల్లో కందమూలాలు, దుంపలతో పాటు పండ్లు విస్తారంగా లభిస్తాయి. ఇక అడవుల్లో సహజ సిద్ధంగా ఉండే సెలయేళ్లు, నీటి కుంటలు, జలపాతాల్లో నీటిని తాగి తమ దాహార్తిని తీర్చుకుంటాయి. అయితే వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పుడు మాత్రం జలవనరులన్నీ ఎండిపోవడంతోపాటు వృక్షాలు సైతం మోడువారడంతో వన్య ప్రాణులకు సరైన తిండి నీరు లభించదు. ఈ ఏడాది సరైన మోతాదులో వర్షాలు కురవకపోవడంతో అడవుల్లో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.

వన్య ప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

మండలంలో ఎండకాలం దృష్ట్యా వన్య ప్రాణుల సంరక్షణ కొరకు తాండూరు ఫారెస్ట్ రేంజ్ అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలను చేపడుతున్నారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా తాండూరు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పెద్దేముల్ మండల పరిధిలోని ఆయా అనుసంధాన గ్రామాలను కలుపుకొని మొత్తం సుమారు 2,409 హెక్టార్ల అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నది. ఈ అటవీ ప్రాంతం నాగులపల్లి, ఆత్కూర్, ఎర్రగడ్డతండా, ఆత్కూర్, సిద్ధన్నమదుగుతండా, తట్టేపల్లి, పాషాపూర్, అడికిచెర్ల, ఇందూరు తదితర గ్రామాలతోపాటు వాటికి అనుసంధానంగా ఉన్న గ్రామాలను మొత్తం ఆవరించి ఉంది. ఈ అటవీ ప్రాంతంలో ముఖ్యంగా అటవీ జంతువులు, పక్షుల్లో నీల్‌గాయ్, జింకలు, మచ్చల దుప్పిలు, కృష్ణ జింకలు, కొండ గొర్రెలు, నెమళ్లు, అడవి పందులు, తదితర పక్షులు, జంతువులు ఎక్కువ మొత్తంలో ఉన్నాయి. ఎండకాలం దృష్ట్యా నాగులపల్లి, అడికిచెర్ల, ఇందూరు తదితర గ్రామాలను ఆవరించి ఉన్న అటవీప్రాంతంలో ఎక్కువ మొత్తంలో పక్షులు, అటవీ జంతువుల గుంపులు ఉండడంతో వాటి దాహార్తిని తీర్చడానికిగాను అక్కడక్కడ సాసర్ పీట్లను ఏర్పాటు చేసి ఒక్కొక్క సాసర్ పీట్‌లో సుమారు 5 వేల లీటర్ల నీటిని నింపి నెలలో 4 సార్లు, వారంరోజులకు ఒకసారి నీటిని నింపి వన్య ప్రాణులను సంరక్షిస్తున్నారు. తాండూరు రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ అటవీ శాఖ అధికారులు ఈ విషయంలో అన్ని రకాల చర్యలు చేపడుతూ వాటిని కాపాడుతున్నారు.



వికారాబాద్: సాసర్‌పిట్‌లో నీటిని నింపుతున్న అటవీ శాఖ అధికారులు

అనంతగిరి అటవీ ప్రాంతంలో...

వికారాబాద్ : వికారాబాద్ అనంతగిరి అటవీ ప్రాంతంలో మొత్తం తొమ్మిది సాసర్‌పిట్‌లు ఉన్నాయని, ఇప్పటికే మూడు సాసర్ పిట్‌లలో నీటిని నింపినట్లు అటవీ శాఖ అధికారులు ఆదివారం తెలిపారు. పలు చోట్ల ఉన్న సాసర్ పిట్‌లకు మరమ్మతులు చేసి త్వరలో నీటిని నింపనున్నట్లు వారు వివరించారు.

అటవీ సంపదను కాపాడుతాం..

అటవీ సంపదను కాపాడడంతోపాటు ఎండాకాలం దృష్ట్యా వన్య ప్రాణులను సంరక్షించడంలో భాగంగా వాటి దాహార్తిని తీర్చడానికి మండల పరిధిలోని నాగులపల్లి ఫారెస్ట్‌లో 3, అడికిచెర్ల ఫారెస్ట్‌లో 5 మొత్తం 8 సాసర్ పీట్లను ఏర్పాటు చేసి నెలలో 4 సార్లు అందులో సుమారు 5వేల లీటర్ల నీటిని నింపి వన్య ప్రాణుల దాహార్తిని తీర్చుతున్నాం. మార్చి, ఏప్రిల్, మే, జూన్ 4 నెలలు తప్పనిసరిగా సాసర్ పీట్లను నీటితో నింపుతాం. ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవో, వాచర్లు సాసర్ పీట్లను పర్యవేక్షించి అందులో నీటిని నింపుతున్నారు. వన్య ప్రాణులను తప్పకుండా కాపాడుతాం.

– శ్యాంసుందర్‌రావు, ఎఫ్ఆర్‌వో, తాండూరు డివిజన్

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, మార్చి 24: క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు మంచి దేహధారుడ్యం ఏర్పడుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో పెద్దేముల్ ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.మహిపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, జితేందర్‌రెడ్డి, ఎస్. నారాయణరెడ్డి,కొమ్ము గోపాల్‌రెడ్డి, డీవై నర్సింహులు, హర్షవర్ధన్‌రెడ్డి, సంతోష్ ఆర్గనైజర్లు డీవై అరుణ్, ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

వికారాబాద్, మార్చి 24 : వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల ఆదివారం పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా నుంచి వెళ్లే మెయిన్ డ్రైనేజ్‌లో మురుగు నిండిపోయి దుర్వాసన వస్తుందని స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో క్లీనింగ్ పనులు చేసినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. మురుగు కాలువలు నిండకుండా ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్ కుమార్ ఉన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

వికారాబాద్, మార్చి 24 : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. వికారాబాద్ సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లికి చెందిన కుమ్మరిపల్లి జంగయ్య(50) భార్య మాణెమ్మ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. కొన్ని రోజుల క్రితం బంధువులతో గొడవలు జరిగాయన్నారు. కుమ్మరిపల్లి నరసింహులు జంగయ్య భూమిని ఏజీపీఏ చేసుకున్నారన్నారు. భూమిని తిరిగి ఇవ్వమంటే ఇస్తాను అంటూ ఇప్పటి వరకు ఇవ్వలేదని, చాలాసార్లు పంచాయతీ పెట్టినా ఇవ్వలేదన్నారు. మనస్తాపానికి గురై జంగయ్య శనివారం పురుగుల మందు తాగాడు. వెంటనే స్థానికులు వికారాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జంగయ్య మృతి చెందాడు. మృతుడి భార్య మాణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కందుకూరు, మార్చి 24 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బైరాగిగూడ గ్రామానికి చెందిన ఎలిమనేటి మంగమ్మకు మంజూరైన రూ.54వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, ఎంపీటీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్యం..

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. ఇందులో భాగంగా ఐశ్వర్య వల్లి తన శిష్య బృందంతో ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో నృత్యకారులు ఆరాధ్య, ప్రవళిక, తన్వీ, శ్రిష్టి, సాహితి, కుసుమితలు పుష్పాంజలి, గరుడగమనా అంశాలను ప్రదర్శించి అలరించారు. కొండాపూర్, మార్చి 24

రేపు తట్టేపల్లి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

పెద్దేముల్, మార్చి 24 : మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 26న ఉదయం 11 గంటలకు చైర్మన్ పి.లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తట్టేపల్లి పీఏసీఎస్ సీఈవో రాజమౌళి ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరపు జమ ఖర్చుల పట్టిక, ఆస్తి అప్పుల పట్టిక, 2024-25 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్ నిర్ణయం, సంఘంలో సభ్యత్వం ఉండి చనిపోయిన వారి పేర్లు తొలగించుట,నూతనంగా నిర్మించిన గోడౌన్ ఖాళీగా ఉన్నందున దానిని మినీ ఫంక్షన్ హాల్‌గా వినియోగానికి లీజుకు ఇచ్చుటకుగాను ఆస్తకి గల సభ్యుల నుంచి దరఖాస్తులు స్వీకరించుట, తదితర అంశాల గురించి చర్చించనున్నారు. సంఘ సభ్యులు సకాలంలో సర్వసభ్య సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని సీఈవో రాజమౌళి కోరారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

పూడూరు,మార్చి 24: యువకులు క్రీడల్లో రాణించాలని ఎస్సై మధుసూదన్‌రెడ్డి, బీజేపీ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జి మారుతి కిరణ్ పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం దేవనోనిగూడ గ్రామ యువకుల ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరకంగా ఎదుగుతారని తెలిపారు. క్రీడల్లో నైపుణ్యం ఉన్న యువకులకు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నేతలు అనిల్, ప్రకాశ్, అశోక్, హరికృష్ణ, అనిల్‌కుమార్, రమేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న పిరమిడ్ సొసైటీ సభ్యులు

దోమ, మార్చి 24 : ప్రతిరోజూ ధ్యానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి అన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బట్ల చందారం, కొండాయపల్లి, బడెంపల్లి, గంజిపల్లి గ్రామాల్లోని ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే ధ్యానం చేయడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ధ్యానం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, చెన్నయ్య, నవీన్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల మండల పరిధిలో...

కులకచర్ల : ప్రతి నిత్యం ధ్యానం చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్ల ఆంజనేయరెడ్డి, ధ్యాన ప్రచార కార్యదర్శి నవీన్ తెలిపారు. ఆదివారం కులకచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో ధ్యానం చేసే పద్ధతుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం ద్వారా గుండె జబ్బులు, బీపీ, షుగర్‌లను తగ్గించుకోవచ్చునని తెలిపారు. నిత్యజీవితంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న వారు ధ్యానం ద్వారా ఒత్తిడి నుంచి బయట పడవచ్చునని అన్నారు. శ్వాసమీద ధ్యాస అనే దానిపైన ధ్యానం చేసి తాము పొందిన అనేక శారీరక, మానసిక లాభాల గురించి వివరించారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, చెన్నయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కులకచర్ల, మార్చి 24 :ఎన్నికల నిబంధనల మేరకు డబ్బు సరఫరా కాకుండా ఉండేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. ఆదివారం చౌడాపూర్ మండల కేంద్రంలో మేయిన్ రోడ్డుపైన ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

అగర్‌మియగూడలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఉప సర్పంచ్ వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి

కందుకూరు, మార్చి 24: యువకులు క్రీడల్లో రాణించాలని అగర్‌మియగూడ మాజీ ఉప సర్పంచ్ వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో యువకులు నిర్వహిస్తున్న ఏపీఎల్ క్రికెట్ పోటీలను ఆయన టాస్‌వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు యువకులు లిక్కి జంగారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రవి, సంతోష్ రెడ్డి, ప్రవీణ్‌యాదవ్, అజయ్‌యాదవ్, వినేశ్, తరుణ్, శ్రీను, నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషిచేయాలి

కులకచర్ల, మార్చి 24 : పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, చౌడాపూర్ మండల ఇన్‌చార్జి ఘనాపురం వెంకటయ్యగౌడ్ అన్నారు. ఆదివారం చౌడాపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల గురించి కార్యకర్తలకు వివిధ సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బందయ్య, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రామాంజనేయులు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న మల్లిఖార్జున్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాసయ్య, సీనియర్ నాయకులు పురుశోత్తం, జనార్ధన్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, యువమోర్చ మండల అధ్యక్షుడు శరత్, ఎస్టీమోర్చా మండల అధ్యక్షుడు పాండు నాయక్, భూత్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, నరేశ్, శ్రీను, రాము, శివకుమార్, సంతోశ్, చెన్నప్ప, నర్సింహులు, రవి, చెన్నయ్య, ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలి

పూడూరు, మార్చి 24: పూడూరు మండల బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ అధ్వ ర్యంలో మన్నెగూడలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి రాముయాదవ్ మాట్లాడుతూ జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రధాని మోదీ చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకుడు మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, శ్రీనివాసచారి, రాజేశ్ గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, వెంకటయ్య,శివరాజ్, రవికుమార్, శేఖర్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

తాండూరు రూరల్, మార్చి 24: గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని బెల్కటూర్ గ్రామస్తులు కలసి వినతి పత్రం అంద జేశారు. స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం పునర్నిర్మాణానికి సహకరించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీ ప్రతినిధులు నర్సింహులు, వెంకటేశ్, జగ్గప్ప, సైదప్ప, నర్సప్ప, శ్యామప్ప ఉన్నారు.

'పాతవి రద్దు చేయకుండా కొత్త రిజిస్ట్రేషన్లు చేపట్టవద్దు'

కొండాపూర్, మార్చి 24 : గచ్చిబౌలిలోని డైమండ్‌హిల్స్ ప్లాట్లకు సంబంధించి పాత రిజిస్ట్రేషన్లను రద్దు చేయకుండా కొత్త రిజిస్ట్రేషన్లు చేపట్టవద్దని హై కోర్టు ఆదేశించినట్లు అసోసియేషన్ సభ్యులు ఆదివారం గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డైమండ్‌హిల్స్ లేఅవుట్‌లో 30 ఏండ్ల క్రితం ప్లాట్ల కొనుగోలు చేశామని, చట్టపరంగా కొనుగోలు చేసిన స్థలాలు మావంటూ కొంతమంది ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కొంతమంది పాత రిజిస్ట్రేషన్లు ఉన్నప్పటికీ, డబుల్ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారన్నారు. గతంలో చేసిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయకుండా చేసేకొత్త రిజిస్ట్రేషన్లు చెల్లవని హైకోర్టు తేల్చిచెప్పినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించి ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా సంబంధిత శాఖల అధికారులతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు సభ్యులు తెలిపారు.

3కే రన్‌కు మంచి స్పందన..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ రావుల శేషగిరిరావు

దుండిగల్,మార్చి24 : గాజులరామారం డివిజన్, మిధులానగర్‌లో ఆదివారం ఉదయం నిర్వహించిన 3కే రన్/వాక్ పోటీలకు మంచిస్పందన లభించింది. మిధులానగర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రన్‌ను కార్పొరేటర్ రావులశేషగిరిరావు ప్రారంభించగా.. స్థానిక కాలనీవాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మిథిలా నగర్ వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమైన ఈ రన్.. ప్రగతినగర్ వరకు,తిరిగి అక్కడి నుండి వాటర్ ట్యాంక్ వరకు కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు కొద్దిసేపు నడక/పరిగెత్తడంలో ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా 3కే రన్/నడక పోటీల్లో పాల్గొన్న వారికి పలు ఫార్మా, మెడకల్ సంస్థలు వైద్యపరీక్షలు నిర్వహించారు.

IN THE COURT OF HON'BLE IX ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT : AT L. B. NAGAR
I.A. No. 525 of 2023
in
I.A. NO. 34 OF 2022
in
O.S. NO. 544 OF 2022

Between:
Smt. G. Pentamma
... Petitioner/ Petitioner/ Plaintiff
And
Malgari Vishnuvardhan Reddy
And others
..Respondents/Respondents/ Defendants
To
R6. Gunda Anil Kumar S/o G. Amarnath Aged 30 years occ: business r/o H.No.8-75, near Police Station, Shankerpally, Ranga Reddy District.
...Proposed Respondent no.6

Please take notice that, petitioner herein has filed OS. No.544 of 2022 on the file of Hon'ble IX Addl. District Judge, Ranga Reddy District, at L. B. nagar, wherein IA no. 34 of 2022 filed seeking to implead you as party defendant no.6. Further, seeking to set aside the order dt.28-9-2022 passed in IA.no.34/2022 in respect of proposed respondent no.6, IA filed and also filed condone delay petition vide IA.no. 525/2023. The Hon'ble court passed orders in IA.no.336/2024 granting permission for substitute service of notices on the proposed respondent no.6 As such you i.e. proposed respondent no.6 is hereby intimated to appear before the Hon'ble IX Addl. District Judge, Ranga Reddy District at L. B. nagar on 3-4-2024 in connection with IA.no.525/2023 in IA.no.34/2022 in OS.no.544/2022 at 10-30 A.M. either personally or through advocate.

(AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
Sd/- M.V. Hanumantha Rao
K. Seetharama rao, Advocates
1-3-183/40/68/c/2 Gandhinagar,
Hyderabad -80, Ph: 99481 30900

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT: CHEVELLA
O.S.No. 656 OF 2021

Between:
Smt. G.Bhagya Laxmi & Another
...Petitioners/Plaintiffs
AND
Sri S.Venugopal & Others
...Respondent/Defendant

To,
1.Sri Sara Venu Gopal, S/o. Late. S. Mallesh Goud, Aged about: 47 yrs, Occ: Agriculture, 2. Sri. Sara Raja Gopal, S/o. Late. S. Mallesh Goud, Aged about: 45 yrs, Occ: Agriculture, 3. Sri. Sara Bala Krishna Goud, S/o. Late. S. Mallesh Goud, Aged about: 42 yrs, Occ: Agriculture, **Defendants No.1 to 3** are R/o. H.No. 1646 Old MIG BHEL, Serilingampally, Ranga Reddy District-500032. 6. Smt. Surya Kala, W/o. Late Narahari, Aged about: 58 yrs, Occ: House Hold, R/o. Plot No. 310, Sai Bhagavan Colony, Beeramguda, Ameenpur-502032. 7. Smt. G.Devanjali, W/o. Late G. Narsimha Goud, Aged about: 54 yrs, Occ: House Hold, R/o. Flat No. 202, Aishwarya heights, Venkateshwara Colony, Serilingampally-500072. 8. Sri. Sara Narsing Rao, S/o. Late S. Shankaraiah Goud, Aged about: 60 yrs, Occ: Self Employee, 9. Smt. Sara Madhavi W/o. Late S. Ramesh Goud, Aged about: 44yrs, Occ: Agriculture, **Defendants No. 8 & 9** are R/o. H.No. 1077, Old MIG Phase-I, Serilingampally, Hyderabad-500032.

Please take notice that the above named plaintiffs filed the suit for partition and separate possession against respondents/defendants in respect of the Agricultural land bearing Sy.No. 66, admeasuring Ac.2-21 gts, and in Sy.No. 69, admeasuring Ac.2-10 Gts, and in Sy.No. 70, admeasuring Ac.0-17 Gts, total admeasuring Ac.5-08 Gts, situated at Gopularam Village, Shankarpally Mandal, Ranga Reddy District, and the above suit stands posted to 26-03-2024. It is submit you made party the above case as respondent/defendant No. 1 to 3 and 6 to 9, if you have any right or title whatsoever hereby requested to appear in person or by pleader before this Hon'ble Court on 26-03-2024 at 10:30 A.M. Otherwise the matter will be called and decided ex-parte in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- M/s. G.CHANDRA SHEKAR, Advocate
Beside Bank Of India, Hyderabad Road,
Chevella, District Ranga Reddy-501503, T.S.
Cell: 9849751314

చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి కృషి

కొండాపూర్, మార్చి 24 : చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజితగౌడ్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 24 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు అన్నారు. ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజినీ బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీషాబాబురావును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ నగరం ఆదర్శవంతంగా అభివృద్ధి చెందిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, తద్వ